APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.


ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :67 | పేజీలు : 04 వెల రూ. 2/- | మంగళవారం 05-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 67 | PAGES : 04 PRICE : 2 | TUESDAY, 05 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు

- తేడా వస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరిక!
- ఇరాన్ 'శాంతి' ప్రతిపాదనలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..
- ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.



ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

- దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు.
- హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మిగతా 2లో



### తిరుమల లడ్డూలో జంతుకొవ్వు

## కలవలేదని సీబీఐ సిట్ తేల్చింది

ఏకసభ్య కమిషన్ ఏకపక్ష కమిషన్‌గా మారిపోయింది
చంద్రబాబుకు అనుకూలంగా దినేష్‌కుమార్ నివేదిక
టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపణ
చంద్రబాబు పన్నాగం పన్ని ఎలాగైనా
తమను దోషులుగా నిలబెట్టాలనే ఏకసభ్య కమిషన్
దినేష్ కుమార్ అనే వ్యక్తికి టీటీడీ చైర్మన్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ




తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏర్పాటు చేసిన దినేష్‌కుమార్ ఏకసభ్య కమిషన్..ఏకపక్ష కమిషన్‌గా మారిందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు చెప్పినట్టుగానే దినేష్‌కుమార్ తన నివేదికను తయారు చేశారని స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు కంటే ముందే ఈ నివేదిక ఎల్లో మీడియాకు చేరిందన్నారు. మమ్మల్ని విచారణకు మిగతా 2లో

- ★పారిశ్రామిక క్లస్టర్లకు లాజిస్టిక్స్ కనెక్టివిటీ
- ★రవాణా వ్యయం తగ్గించటమే కీలకమైన అంశం
- ★ఇండస్ట్రీ- ఇన్ఫ్రా- టూరిజం అంశాలపై ప్రత్యేక దృష్టి
- ★ఏపీలో ప్రాడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- ★ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.
- ★పజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు.
- ★ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు.
- ★ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు.

### మోదీ దార్శనికతపై ప్రజల

## విశ్వాసం పెరుగుతోంది

గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు
'వికసిత భారత్' లక్ష్యానికి మద్దతు..
'సబ్ కా సాథ్' నినాదం అమలు..
ప్రజల ఆకాంక్షల ప్రతిబింబం..



అమరావతి, మే 04: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం మిగతా 2లో

## అభివృద్ధి సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణం



- ❄బెంగాల్‌లో ఆటవిక పాలన అంతమొందింది
- ❄విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు
- ❄కేరళలో బీజేపీ ఓట్ షేర్ పెరిగిందన్న సత్యకుమార్
- ❄మతాల మధ్య విద్వేషాలు పెంచి అక్రమ చొరబాటులకి ఓటర్ ఐడి కార్డులు ఇచ్చి బెంగాల్ పేదలకి మట్టి కొట్టిన ఆటవిక పాలన అంతమొందిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

మతాల మధ్య విద్వేషాలు పెంచి అక్రమ చొరబాటులకి ఓటర్ ఐడి కార్డులు ఇచ్చి బెంగాల్ పేదలకి మట్టి కొట్టిన ఆటవిక పాలన అంతమొందిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అత్యధిక సీట్లు మిగతా 2లో

## అద్భుతమైన రాజకీయ అరంగేట్రం... టీవీకే విజయ్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

### 'రాగిజావ' పంపిణీ మరో మూడేళ్లు పొడిగిస్తూ ఎంవోయూ

- ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది.
- మెనూలో మార్పులతో ఎక్కువమంది భోజనం చేస్తున్నారు. భోజనం మరింత రుచి, శుచిగా వడ్డించేలా మంత్రిగా నారా లోకేష్ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు.



ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా మిగతా 2లో

### ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్..

## ఆరు దశాబ్దాల చరిత్రకు బ్రేక్

### వారసత్వ రాజకీయాలకు ముగింపు: టీవీకే ధీమా

- తమిళనాడు ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తున్న నటుడు విజయ్ పార్టీ
- అధికారానికి చేరువలో తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- ఆరు దశాబ్దాల డీఎంకే, ఏఐఏడీఎంకేల పాలనకు ముగింపు సంకేతాలు
- అధికార డీఎంకేకు ఊహించని భారీ పరాజయం
- కొన్ని ప్రాంతాల్లో బలపడిన ఏఐఏడీఎంకే



తమిళనాడు రాజకీయాల్లో ఒక ఊహించని బ్లాక్‌బస్టర్... ఎవరూ అంచనా వేయని ఒక అద్భుతమైన స్క్రిప్ట్ ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాలకు పైగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాజకీయ చరిత్రను మిగతా 2లో

### చరిత్రలో శాశ్వత

## వెన్నుపోటుదారు ఏబీఎన్ రాధాకృష్ణ




- ⌘ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి నిప్పులు చెరిగారు.
- ⌘రాధాకృష్ణను ఉద్దేశించి ఆదివారం బహిరంగ లేఖ విడుదల చేశారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిగతా 2లో

## మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం



- ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.
- 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.

ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, మిగతా 2లో

- ➤ఒక కొత్త అధ్యాయం ప్రారంభం
- ➤తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్
- ➤నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్
- ➤తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస
- ➤బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్
- ➤దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు.
- ➤ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.

### విజయ్‌కి అభినందనలు..

## దీదీకి సానుభూతి

### నా ప్రియ సోదరుడు విజయ్‌కి అభినందనలు: వైఎస్ జగన్

### ఉపరాష్ట్రపతికి వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు

దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన మిగతా 2లో



### తీరు మార్చుకోకపోతే..

## వైసీపీకి గుండు సున్నా ఖాయం



- ❖ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు.
- ❖ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

## వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు

డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.ఫ్లోరిడాలో విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా ఉంటాయని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. "ఇరాన్ చేసిన పనులకు వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు" అని పేర్కొంటూ, ఈ ఒప్పందంపై తనకు ఉన్న అనుమానాలను వ్యక్తం చేశారు. ఇరాన్‌పై తిరిగి దాడులు చేసే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. "ఇరాన్ గనుక ఏదైనా తప్పుడు పని చేసినా లేదా సరిగా ప్రవర్తించకపోయినా, దాడులు తిరిగి ప్రారంభించే అవకాశం ఉంది" అని హెచ్చరించారు. ప్రస్తుతానికి యుద్ధ కార్యకలాపాలు నిలిచిపోయినప్పటికీ, ఇరాన్ తన వైఖరి మార్చుకోకపోతే మళ్ళీ సైనిక చర్య తప్పదని ఆయన పరోక్షంగా సూచించారు. అయితే మానవతా దృక్పథంతో తాను సైనిక చర్య కంటే దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తానని కూడా ఆయన పేర్కొన్నారు.ఇరాన్ పంపిన 14 పాయింట్ల ప్రతిపాదనలో హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం ప్రధానాంశంగా ఉంది. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా కలిగిన ఈ మార్గం మూతపడటంతో అమెరికాలో పెట్రోల్ ధరలు భారీగా పెరిగాయి. అణ్వాయుధ చర్చలు చివరి దశలో చూద్దామని, ప్రస్తుతానికి యుద్ధాన్ని ముగించి అమెరికా విధిస్తున్న దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ తమపై మళ్ళీ దాడులు చేయవనే హామీని కూడా ఇరాన్ డిమాండ్ చేస్తోంది. దీనికి బదులుగా హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని పేర్కొంది.నవంబర్‌లో జరగనున్న కాంగ్రెషనల్ మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వంపై దేశీయంగా తీవ్ర ఒత్తిడి ఉంది. ఇంధన ధరల పెరుగుదల ఓటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో, హార్ముజ్ జలసంధిని త్వరగా తెరిపించడం ట్రంప్‌కు అనివార్యంగా మారింది. అయితే, ఇరాన్ అణ్వాయుధాలను పొందకుండా శాశ్వత ఒప్పందం కుదిరితేనే యుద్ధాన్ని పూర్తిగా ముగిస్తామని వాషింగ్టన్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ఇరాన్ విదేశాంగ మంత్రి స్పందిస్తూ.. అమెరికా తన వైఖరిని మార్చుకుంటే తాము దౌత్యానికి సిద్ధమని ప్రకటించారు. అణ్వాయుధ చర్చలను పక్కన పెట్టి, ముందుగా యుద్ధాన్ని ముగించే దిశగా అడుగులు వేయడం ద్వారా అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఇరాన్ భావిస్తోంది. ప్రస్తుత మధ్యవర్తుల ద్వారా ఈ చర్చలు కొనసాగుతుండటంతో, రాబోయే రోజుల్లో ఇరాన్ సమర్పించబోయే తుది ముసాయిదాపై ప్రపంచ దృష్టి సారించింది.ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఫ్లోరిడాలో విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా ఉంటాయని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. "ఇరాన్ చేసిన పనులకు వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు" అని పేర్కొంటూ, ఈ ఒప్పందంపై తనకు ఉన్న అనుమానాలను వ్యక్తం చేశారు. ఇరాన్‌పై తిరిగి దాడులు చేసే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. "ఇరాన్ గనుక ఏదైనా తప్పుడు పని చేసినా లేదా సరిగా ప్రవర్తించకపోయినా, దాడులు తిరిగి ప్రారంభించే అవకాశం ఉంది" అని హెచ్చరించారు. ప్రస్తుతానికి యుద్ధ కార్యకలాపాలు నిలిచిపోయినప్పటికీ, ఇరాన్ తన వైఖరి మార్చుకోకపోతే మళ్ళీ సైనిక చర్య తప్పదని ఆయన పరోక్షంగా సూచించారు. అయితే మానవతా దృక్పథంతో తాను సైనిక చర్య కంటే దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తానని కూడా ఆయన పేర్కొన్నారు.

## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

బీరుట్: దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు. హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మొత్తం 9 గ్రామాల ప్రజలను వెంటనే నివాసాలు వదిలివెళ్లిపోవాలంటూ ఇజ్రాయెల్ ఆర్మీ హెచ్చరికలు జారీ చేసింది.కెఫర్ దజాల్‌లో ఓ కారుపై జరిగిన దాడిలో ఇద్దరు, బ్రైజాహ్ గ్రామంలోని నివాసంపై జరిగిన దాడిలో ముగ్గురు, షౌకిన్‌పై దాడిలో మరో ఇద్దరు మృతి చెందారని లెబనాన్ ప్రభుత్వం తెలిపింది. సరిహద్దుల్లోని యరౌన్‌లోని కేథలిక్ చర్చిలోని కొంత భాగాన్ని ఇజ్రాయెల్ ఆర్మీ ధ్వంసం చేసినట్లు నిర్వాహకులు ఆరోపించారు.కాగా, హెజ్‌బొల్లా లక్ష్యంగా 24 గంటల వ్యవధిలో సుమారు 50 వైమానిక దాడులను చేపట్టినట్లు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది. శనివారం తీర ప్రాంతంలోని బయెడ్ అనే గ్రామంలోని ఓ ఇంట్లో చేరిన ఇజ్రాయెల్ బలగాల లక్ష్యంగా డ్రోన్ దాడి చేసినట్లు హెజ్‌బొల్లా సైతం ప్రకటించుకుంది.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణం

సాధించిన విజయం వైపు దూసుకెళ్లడంపై ఆయన స్పందించారు. ప్రాంతాలు అభివృద్ధి ప్రజలకి మౌలిక సదుపాయాలు, సంపద సృష్టి కారణంగానే మోదీని బెంగాల్ ప్రజలు ఆశీర్వదించారని సత్యకుమార్ వ్యాఖ్యానించారు. ఒక్కసారి గెలిచిన అనంతరం రెండో సారి గెలవడం అనేది అసంభవంగా ఉండేటువంటి పరిపాలనలు చేస్తూ ప్రజలు పాలనకి బీజాల కూటమి నాంది పలుకుతుందన్నారు. చాలా రాష్ట్రాల్లో బీజేపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తోందని తెలిపారు.అక్రమ చొరబాటుల్ని గుర్తించి వారి వారి దేశాలకి పంపించడం జరుగుతుందని చెప్పారు. డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ నినాదంతో బీజేపీ రాష్ట్రాల్లో పాలన క్రియాశీలం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఏ ప్రాంత ప్రజలకి అన్యాయం చేయకుండా సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో అభివృద్ధి చేయటం మోదీ నిదర్శనమన్నారు. బీజేపీ సిద్ధాంతులపట్ల ప్రజలకి విశ్వాసం ఉంటున్నారు. అస్సాంలోనూ బీజేపీ విజయ దుందుభి మోగించిందని సత్యకుమార్ పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. బెంగాల్, అసోంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఆధిక్యంపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాల్లో పాల్గొన్న ఆయన, ఈ ఫలితాలను 'చారిత్రక తీర్పు'గా అభివర్ణించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు అవినీతి పాలనకు చరమగీతం పాడుతూ స్పష్టమైన తీర్పునిచ్చారని, అసోంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తోందని పేర్కొన్నారు. కేరళలో బీజేపీ ఓట్ షేర్ గణనీయంగా పెరగడం దేశవ్యాప్తంగా మారుతున్న రాజకీయ సమీకరణాలకు నిదర్శనమని ఆయన విశ్లేషించారు.జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు బీజేపీని ఎదుర్కోవడానికి చేతులు కలిపినప్పటికీ, ప్రజలు మాత్రం 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదానికే పట్టం కట్టారని సత్యకుమార్ తెలిపారు. గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈ విజయాలకు వెన్నెముక అని పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ విషయంలో 'డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్' (గుర్తించడం, తొలగించడం, బహిష్కరించడం) దిశగా బీజేపీ అడుగులు వేయడం ఆ రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమని మంత్రి స్పష్టం చేశారు.

## చరిత్రలో శాశ్వత వెన్నుపోటుదారు ఏబీఎన్ రాధాకృష్ణ

నందమూరి లక్ష్మీపార్వతి నిప్పులు చెరిగారు. రాధాకృష్ణను ఉద్దేశించి ఆదివారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో 'రాధాకృష్ణా నీ బాసిక్, నీకు, రామోజీకి వెన్నుపోటుదారులనే బిరుదు చరిత్ర పుటల్లో శాశ్వతంగా ఉండిపోతుంది. మీరు పోలోటంటూ ఎంత కలరింగ్ ఇచ్చుకున్నా లాభం లేదు. ఎందుకంటే బతుకంతా అబద్ధాలతో బతుకుతారు. ధీకొట్టిన మీ బతుకులంతే. ఒక్క ప్రశ్న అడుగుతాను. నేను చేసిన తప్పేమిటి? ఒక్క రుజువు చూపించగలరా? ఎమ్మెల్యేలు ఎన్టీఆర్‌కు వ్యతిరేకం అయితే టీడీఎల్పీ మీటింగ్ పెట్టి అందులో తమ నాయకుడిని ఎన్నుకోవచ్చు కదా? కనీసం అసెంబ్లీలో ఎన్టీఆర్ గారు ఏం చెప్పేవారో ఆయనను మాట్లాడనివ్వొచ్చు కదా? ఎన్నికల ముందే మీ సీబీఎన్ ఎమ్మెల్యే కాండిడేట్లకు డబ్బులిచ్చాడు వంచారు. వైశ్రాయ్ హోటల్లో బిల్డర్ సిండికేట్‌తో కుమ్మక్కు ఎమ్మెల్యేలతో బేరాలు చేసింది ఎవరు? ఎన్టీఆర్ గారు హోటల్ దగ్గరకు వస్తే చెప్పులేసింది ఎందుకు? జర్నలిస్టులందరికీ నువ్వు(రాధాకృష్ణ) డబ్బు పంపిణీ చేసి తప్పుడు రాతలు రాయించలేదా? పార్టీ నుండి ఎన్టీఆర్‌ను సస్పెండ్ చేసింది మీ చంద్రబాబే కదా?. ఎన్నికల్లో రాష్ట్రమంతా నేను, ఎన్టీఆర్ ఇద్దరమే కదా తిరిగాము. ప్రజలు 256 సీట్లు ఇచ్చి ఆశీర్వదించారు.ఎనిమిది నెలలు తిరగకముందే నన్ను బూచిగా చూపించి ఆయన పదవి లాగేసిన నీచులు మీరు కదా? కష్టపడిన మా ఇద్దరి జీవితాలు నాశనం చేసిన దుర్మార్గులు మీరే కదా? నా తప్పేమిటో ఆ రోజే మీటింగ్‌లో పెట్టి ఉంటే తెలిసేది. అప్పుడు ఎన్టీఆర్ మీద, ఇప్పుడు జగన్ మీద మీ అబద్ధాల చెత్త పలుకులు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. ముందు నీ చెత్తపలుకులో ఎన్టీఆర్ జామాత దశమ గ్రహం క్యాసెట్ మీద, ధర్మపీఠంలో స్వయంగా చెప్పిన వీడియో మీద ఒక పలుకు పలికితే జర్నలిస్ట్‌గా కొంచెమైనా న్యాయం పాటించిన వాడివి అవుతావు. ధైర్యం ఉంటే నా ఈ లెటర్ నీ పేపర్లో వెయ్యి. అయినా మీలాంటి వెన్నుపోటుదారులకు నిజాయితీ ఎక్కడుంటుంది. మీ పాపాలు పండే సమయం దగ్గర్లోనే ఉంది. అప్పుడు రాద్దువుగాని సరికొత్త పలుకు' అని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.

## తీరు మార్చుకోకపోతే.. వైసీపీకి గుండు సున్నా ఖాయం

అనంతరం మాట్లాడుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు.అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. 'మహానాడు ఎక్కడ పెట్టాలో చెప్పటానికి వైసీపీ నేతలు ఎవరు? మా పార్టీ అధినేత నిర్ణయిస్తారు' అని అన్నారు. వైసీపీ తీరు మార్చుకోకపోతే ఆ పదకొండు సీట్లు కూడా ఈసారి రావని.. జనం గుండు సున్నా పెడతారంటూ మంత్రి నారాయణ హెచ్చరించారు.

## మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

నితిన్ నబిన్ నాయకత్వంపై ప్రజలకు గట్టి నమ్మకం ఉందని వెల్లడించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లభించిందని.. తమిళనాడులో హంగ్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, డిజిటల్ పురోగతికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు. దేశాభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

# మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది

చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.ప్రస్తుత ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, 'వికసిత భారత్' దార్శనికతకు ఇది బలమైన మద్దతని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తితో దూసుకెళ్తున్న ఎన్డీఏ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ మరింత బలోపేతం అవుతుందని ఉద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో సోమవారం ప్రాడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి ఎకనామిక్ రీజియన్, తిరుపతి ఎకనామిక్ రీజియన్ ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన పథకం( భవ్య పథకం) కింద చేపట్టనున్న పారిశ్రామిక పార్కులు, కెమికల్ పార్కుల అభివృద్ధి పై సీఎం చర్చించారు. 2026-27లో ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్ ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సహా 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై సమీక్షలో చర్చించారు. పారిశ్రామిక పార్కుల్లో ప్రాడెక్టు పర్ఫెక్షన్ తో పాటు లాజిస్టిక్స్ ను కూడా అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ లాంటి మౌలిక సదుపాయాలు ఈ లాజిస్టిక్స్ పార్కులకు అనుసంధానమయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేకించి రవాణా వ్యయం తగ్గితే ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక క్లస్టర్లకు రైల్, రోడ్, పోర్టు కనెక్టివిటీ జరిగేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచనలు చేశారు.

ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధి

స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు నాణ్యత పెరిగితేనే గ్లోబల్ స్థాయికి చేరుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉత్పత్తులకు స్థానికంగా, ప్రాంతీయంగా, దేశ, విదేశీ మార్కెట్లకు చేరేలా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈల్లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారయ్యేలా ప్రోత్సాహం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ఏర్పాటు చేయటం ద్వారా రైతులకూ ప్రయోజనం కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన భవ్య పథకం ద్వారా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో రసాయనాల తయారీ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమలు- మౌలిక సదుపాయాలు- పర్యాటకం అనే విధానంలో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రతీ జిల్లాలోనూ ఓ మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కలుగుతాయన్నారు. ప్రతీ పారిశ్రామిక క్లస్టర్ వద్దా ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ఏపీ ఎంఎస్ఎంఈల స్థాపనలో అగ్రస్థానంలో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ జరగాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల్లోనూ కోర్సులను హైబ్రీడ్ విధానంలో అందించే ఆలోచన చేయాలన్నారు. సమీక్షకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి సమస్య ను వివరించారు. వారి సమస్యలు విన్న అనంతరం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15 వరకు పూర్తి స్థాయి నివేదిక కావాలని ఆదేశించారు. మే 15 తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు ఏలాంటి పరిష్కారం చూపాలి త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా మారిన పరిస్థితులను బట్టి విదేశాలలో చెత్త సేకరణ కోసం అవలంబిస్తున్న శాస్త్రీయ పద్ధతులను అధ్యయనం చేసేందుకు గాను అవసరమైతే అఖిలపక్ష పార్టీల కమిటీలతో పాటు అధికారుల బృందాన్ని విదేశాలకు పంపుతామని తెలిపారు. ఎండ్ల తరబడి అపరిష్కృతంగా ఘటకేసర్ రైల్వే వంతెన నిర్మాణం లో జరుగుతున్న జాప్యంపై వజ్రేష్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళగా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి వంతెన వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, ముప్పు రామారావు, జేఏసీ ప్రతినిధులు శంకర్ నారాయణ, పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ప్రభుత్వానికి కళ్ళు, చెవులు ప్రభుత్వ విప్ లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో శాసనసభ, శాసనమండలి విప్ లతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో అనేక అంశాలపైన సీఎం, విప్?లతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలను విప్ లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.వేసవి నేపథ్యంలో నియోజవర్గాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలకు తీసుకోవాల్సిన చర్యలు, ధాన్యం సేకరణలో పురోగతి వివరాలను విప్ లు సీఎంకి దృష్టికి తీసుకువచ్చారు.

# విజయ్‌కి అభినందనలు.. దీదీకి సానుభూతి

ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు జగన్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు."నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి పోటీ చేసిన ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం నిజంగా గొప్ప విషయం. ప్రజాసేవలో మీరు ప్రారంభించిన ఈ కొత్త అధ్యాయంలో మీకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. దేవుడు మీకు తోడుగా ఉండాలి" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.అదే సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల సరళిని ఉద్దేశిస్తూ అక్కడి పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. "దీదీకి నా సానుభూతి తెలియజేస్తున్నాను. గెలుపు బాటలో ఉన్న బీజేపీకి, ఇతరులకు అభినందనలు" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలిచి 175 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో విజయ్ పార్టీ 19 స్థానాల్లో నెగ్గి, మరో 88 స్థానాల్లో ముందుంజలో ఉంది. మొత్తమ్మీద విజయ్ పార్టీ తమిళనాడులో ప్రభంజనం సృష్టిస్తోంది.తమిళనాడు రాజకీయాల్లో అడుగుపెట్టి, తన మొట్టమొదటి ఎన్నికల్లోనే విజయ్ నేతృత్వంలోని పార్టీ అతిపెద్ద శక్తిగా అవతరించడం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు."నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు" అంటూ జగన్ తన సందేశాన్ని పంచుకున్నారు. తొలి ప్రయత్నంలోనే ఇంతటి ఘన విజయాన్ని సాధించడం అద్భుతమని, ఇది విజయ్ పట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని జగన్ కొనియాడారు.

ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో విజయ్ ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారని, ఈ ప్రయాణంలో ఆయనకు అపారమైన బలం, విజయం కలగాలని జగన్ ఆకాంక్షించారు. "దేవుడు మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడు" అని చెబుతూ విజయ్‌కు అండగా నిలిచారు. రాజకీయాల్లోకి రావడం అంటే కేవలం అధికారం మాత్రమే కాదని, అది నిరంతర ప్రజా సేవ అని జగన్ గుర్తుచేశారు.

రాజకీయ పరిణామాలపైనా...

అదే సమయంలో దేశంలోని ఇతర రాజకీయ పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (దీదీ) పట్ల తన సానుభూతిని వ్యక్తం చేశారు.. ఎన్నికల్లో రాణించిన బీజేపీ నేతలకు అభినందనలు తెలిపారు. ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యతను గుర్తిస్తూనే ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చే తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్ పేర్కొన్నారు.భారతదేశ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ జన్మదినం నేడు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వైఎస్సార్సీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా విషెస్ తెలియజేస్తూ ఓ సందేశం ఉంచారు.వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌కు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పందించారు. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు చెప్పారాయన.చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ భారత దేశపు 15వ ఉపరాష్ట్రపతి. తమిళనాడుకు చెందిన ఈయన.. బీజేపీలో సుదీర్ఘకాలం పని చేశారు. లోక్‌సభ సభ్యుడిగా, తమిళనాడు బీజేపీ చీఫ్‌గా, ఆపై పలు రాష్ట్రాలకు గవర్నర్‌గానూ పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది సెంట్రల్ జైలుకు రావడం ఇది రెండోసారి అని, మొదటిసారిగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలో గిరిజనులను అక్రమ కేసులతో అరెస్టు చేసినప్పుడు రావడం జరిగిందని, మరోసారి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నెక్రిశాంక్ పై అక్రమ కేసులతో జైల్లో ఉంచారని ఈ అక్రమ కేసులకు భయపడేది లేదు అంటూ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన క్రిశాంక్ పై 35 పైగా కేసులు నమోదు చేశారని స్టేషన్ బెల్ వచ్చే వాటిలో అరెస్టు చేసి జైల్లో బంధించాలని ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాల పై ప్రశ్నించడమే ఆయన చేసిన తప్పు అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అల్లుడు ఆయన బావమరిది ఆయన కుటుంబ సభ్యులు చేసే అవినీతి పై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా పై చూపే శ్రద్ధలో ఒక్క పైసా అభివృద్ధి పై చూపిన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారో అనే పరువు, సిగ్గు లజ్జ ముఖ్యమంత్రికి లేవని తీవ్ర పదజాలంతో విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్ లను అమలు చేసే వరకు ఎంత వేధించిన ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదని అన్నారు.

## అద్భుతమైన రాజకీయ అరంగేట్రం... టీవీకే విజయ్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

కూటమి ప్రభుత్వం అందిస్తోంది.మెనూలో మార్పులతో ఎక్కువమంది భోజనం చేస్తున్నారు. భోజనం మరింత రుచి, శుచిగా వడ్డించేలా మంత్రిగా నారా లోకేష్ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అదనపు పోషకాహారం అందించే నిమిత్తం శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో ప్రస్తుతం అమలులో ఉన్న రాగిజావ పంపిణీ కార్యక్రమం మరో మూడేళ్లు కొనసాగింపునకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో 2026-29 కాలానికి విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం కొనసాగించేందుకు శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభం కాగా.. ఈ ఏడాది ఏప్రిల్ తో కాలపరిమితి ముగిసింది. దీంతో పొడిగింపునకు విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

జోనల్ వారీగా మెనూ..

ప్రస్తుతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో జోనల్ వారీగా విద్యార్థులకు మెనూ అమలుచేస్తున్నారు. ఈ మెనూలో ఫోర్టిఫైడ్ ఫైన్ రైస్, వారానికి 5 సార్లు గుడ్డు, వారానికి మూడు సార్లు చిక్కీ, అలాగే పోషకాహారపు పదార్థులుగా చిక్కీలేని రోజుల్లో రాగిజావను వారానికి మూడు సార్లు అందిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వం ఏడాదికి సుమారు 1,850 కోట్లు ఖర్చుచేస్తోంది. తద్వారా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్, అటెండెన్స్, డ్రాప్ అవుట్స్ నివారణ, పోషకస్థాయిలు మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది.

### మూడేళ్లలో రూ.80 కోట్లు కేటాయింపు

విద్యార్థులకు హెల్త్ సప్లిమెంట్‌గా రాగిజావను పంపిణీ చేస్తున్నారు. 10 గ్రాముల రాగి పిండి, 10 గ్రాముల బెల్లం పొడిని 150 మిల్లీలీటర్ల వేడినీటిలో కలిపి విద్యార్థులకు అందించడం జరుగుతోంది. తద్వారా కాల్షియం, ఐరన్‌తో సమృద్ధిగా ఉండి పోషకాహారాన్ని మెరుగుపరుస్తుంది. రాగిపిండి, బెల్లంపొడిని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఉచితంగా అందిస్తుంది. ట్రస్ట్ ద్వారా జిల్లా కేంద్రాల వరకు సరఫరా చేస్తారు. అక్కడి నుంచి పౌరసరఫరాల శాఖ ద్వారా పాఠశాలలకు పంపిణీ చేస్తారు. ఇందుకోసం మూడేళ్లలో రూ.80 కోట్ల వరకు వెచ్చించనున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతమైన రాజకీయ అరంగేట్రం చేసిన టీవీకే అధినేత, హీరో విజయ్ కు ఏపీ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ ఎన్నికల ఫలితాలు ఆ రాష్ట్ర ఓటర్ల మారుతున్న ఆకాంక్షలను ప్రతిబింబించడమే కాకుండా తమిళనాడు రాజకీయ ముఖచిత్రంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికాయని ఆయన చెప్పారు. విజయ్ తన ప్రజా జీవితంలో ప్రజల అంచనాలకు అనుగుణంగా పూర్తి బాధ్యతతో, అంకితభావంతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. విజయ్ రాజకీయ ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్.. ఆరు దశాబ్దాల చరిత్రకు బ్రేక్

తిరగరాస్తూ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే అంచున నిలిచి, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

వ్యూహాలు.. ఫలితాలు

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మధ్యాహ్నం 1 గంట సమయానికి టీవీకే రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు గానూ 107 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మేజిక్ ఫిగర్‌కు కేవలం 11 సీట్ల దూరంలో నిలిచింది. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ద్రవిడ దిగ్గజాల మధ్య నూతన శక్తిగా బరిలోకి దిగిన టీవీకే, అందరి అంచనాలను తలకిందులు చేసింది. 1962లో కె. కామరాజ్ నేతృత్వంలోని కాంగ్రెస్ తర్వాత తమిళనాడులో ఒక ద్రవిడేతర పార్టీ అధికారం చేపట్టడం ఇదే ప్రథమం కానుంది.ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఈ ఎన్నికల్లో ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. అయితే, ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయం లేదనుకున్న ఓటర్లకు విజయ్ ఒక కొత్త 'ఎంపిక'ను అందించారు. పెరియార్ సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని తన ప్రచారంలో జోడించి, డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై, ఏఐఏడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీఆర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని చెప్పడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు.

డీఎంకేకు కోలుకోలేని దెబ్బ

ఈ ఫలితాలు డీఎంకేకు కోలుకోలేని దెబ్బ. వరుస విజయాలతో దూకుడు మీద ఉన్న స్టాలిన్ పార్టీకి ఇది ఊహించని పరాజయం. 2011లో జయలలిత చేతిలో ఓటమి తర్వాత డీఎంకే పదేళ్ల పాటు రాజకీయంగా ఇబ్బందులు పడింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఏఐఏడీఎంకేకు పునరుజ్జీవం

మరోవైపు ఈ ఎన్నికల ఫలితాలు ఏఐఏడీఎంకేకు ఒకరకంగా పునరుజ్జీవం లాంటివి. నాయకత్వ లేమి, ముఖ్య నేతలు పార్టీని వీడటంతో బలహీనపడిందని భావించినప్పటికీ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో పట్టు నిలుపుకొని ఆశ్చర్యపరిచింది. ఓటమి పాలైనా, పార్టీ పునర్నిర్మాణానికి ఈ ఫలితాలు ఒక బలమైన పునాది వేశాయని చెప్పవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికలు తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది.

## తిరుమల లడ్డూలో జంతుకొవ్వు కలవలేదని సీబీఐ సిట్ తేల్చింది

పిలవకుండానే మాపై ఆరోపణలు చేస్తూ కథనాలు రాయడం ఏంటని మండిపడ్డారు. మాపై బురదజల్లేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఈ కమిషన్‌ను ఉపయోగిస్తున్నారని తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. ఇందాపూర్-హెరిటేజ్ డెయిరీ మధ్య ఉన్న అక్రమ సంబంధం బయటపడుతుందనే భయంతో చంద్రబాబు డైవర్షన్ కోసం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు.తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీం కోర్టునియమించిన సీబీఐ-సిట్ దాదాపు ఏడాదిన్నర పైగా విచారణ చేపట్టింది. లడ్డూ కల్తీ వ్యవహారంలో రాజకీయ నాయకుల ప్రమేయం లేదని సీబీఐ--సిట్ నివేదిక స్పష్టంగా తెలిపినా, చంద్రబాబు, పవన్‌లు వైయస్సార్‌సీపీ పాలనలో తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలిపారనే ఆరోపణలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ దినేష్‌కుమార్‌తో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి, 45 రోజుల్లో నివేదిక ఇవ్వమని ఆదేశించి తరువాత కాలవ్యవధిని పొడిగించింది. అయితే ఈ కమిషన్ ఏకపక్షంగా మారి చంద్రబాబు పక్షాన నివేదిక ఇచ్చింది. కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల కాక ముందే ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల చేతుల్లోకి వెళ్లి విభిన్న కథనాలు ప్రచారం చేస్తున్నాయి. ఒక పత్రికలో అనిల్ సింఘాల్, మరొకటిలో ధర్మారెడ్డి పేర్లు, తరువాత మా పేర్లను కూడా చేర్చడం అనుమానాస్పదం. దినేష్‌కుమార్ నివేదిక ప్రకారం నేను, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పర్చేజ్ కమిటీలో కేవలం ప్రత్యేక ఆహ్వానితులమే, పూర్తి స్థాయి సభ్యులు కాదు. అసలు సభ్యులైన మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని సీబీఐ గంటల తరబడి విచారించగా, నన్ను మాత్రం 15 నిమిషాల్లోనే బయటకు పంపించి నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పి పంపించారు దినేష్‌కుమార్ అనే వ్యక్తి ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఐఏఎస్ అధికారిగా పేరుంది. గతంలో చంద్రబాబు హయాంలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆయనకు ఇప్పుడు టీటీడీ చైర్మన్ పదవి ఆశ చూపించి, ఏకసభ్య కమిషన్‌గా నియమించి, చంద్రబాబు చెప్పినట్టుగా నివేదిక ఇప్పించారు. ఆయన రెండు నెలలు కొండపై విచారణ చేశామని చెబుతున్నారు... అయితే అనిల్‌కుమార్ సింఘాల్, ధర్మారెడ్డి వంటి వారిని పిలిచారా? నిందితులుగా పేర్కొంటున్న జగదీశ్వర్‌రెడ్డి, బాలాజీ, విజయభాస్కర్, సురేంద్రనాథ్‌లను విచారించారా? మమ్మల్ని ఎప్పుడైనా విచారణకు పిలిచారా? పిలవకుండానే మీ ఇష్టం వచ్చినట్లు నివేదిక ఎలా ఇస్తారు? ఏడాదిన్నర పాటు సీబీఐ--సిట్ అధికారులు ఎనిమిది రాష్ట్రాలు తిరిగి వందల మందిని విచారించి ఇచ్చిన నివేదిక కంటే మీ విచారణ గొప్పదా? సీబీఐ మమ్మల్ని ఎవరినీ దోషులుగా నిర్ధారించలేదు కాబట్టి, మమ్మల్ని దోషులుగా చూపించేందుకు ఉద్దేశపూర్వకంగానే ఈ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేశారు.దినేష్‌కుమార్ నివేదికపై ఈనాడులో కథనం వచ్చిన వెంటనే టీటీడీ బోర్డు సభ్యులు హడావుడిగా మీడియా ముందుకు వచ్చి ఈ నెల 6న బోర్డు మీటింగ్‌లో తీర్మానం చేసి మాపై క్రిమినల్ కేసులు పెడతామని చెబుతున్నారు. చాలెంజ్ చేస్తున్నాం... దమ్ముంటే కేసులు పెట్టండి. అదే పత్రికలో నేను, భాస్కర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుల మేనని, చర్యలు బోర్డు నిర్ణయానికే వదిలేశారని రాశారు. అనిల్ కుమార్ సింఘాల్‌పై ఎలాంటి చర్యలకు కమిషన్ ఆదేశించకపోయినా, ఆయన కింద ఉన్న సీఈవో బాలాజీ, ధర్మారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు సూచించడం ఆశ్చర్యకరం. ఇందులో ఉన్న మతలాబు ఆలోచించాలి. దినేష్‌కుమార్‌ను ఉద్దేశపూర్వకంగానే ఏకసభ్య కమిషన్‌గా నియమించారు. ఇందాపూర్--హెరిటేజ్ సంబంధం ఏమిటి? దీనిపై కూడా దినేష్‌కుమార్ విచారణ చేయాలి. ఆ సంస్థ నుంచి సుమారు 82 వేల కేజీల నెయ్యి సరఫరా జరిగిన విషయాన్ని ఎందుకు పట్టించుకోలేదు?

## అరుదైన వ్యాధితో బాలుడి పోరాటం...

# మానవత్వానికి స్నేహితుడి చేయూత

- కండర క్షీణత వ్యాధితో రాము పోరాటం
- స్నేహితుడి సహాయం ఆదర్శం
- దాతల సహకారం కోసం కుటుంబం ఎదురుచూపు



**పత్తికొండ, మే 04 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పులికొండ గ్రామానికి చెందిన రాము అరుదైన కండర క్షీణత వ్యాధితో ప్రాణాల కోసం పోరాడుతున్నాడు. చిన్న వయసులోనే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఈ బాలుడి పరిస్థితి హృదయ విదారకంగా మారింది. ఈ వ్యాధి చికిత్స కోసం సుమారు రూ.16 కోట్ల భారీ వ్యయం అవసరమని వైద్యులు సూచించడంతో బాలుడి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. సాధారణ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న కుటుంబానికి ఈ స్థాయి వ్యయం భరించడం అసాధ్యమై, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరినీ వేడుకుంటూ సహాయం కోరుతున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మానవత్వం ఇంకా జీవించి ఉందనే ఉదాహరణగా నిలిచే ఘటన చోటుచేసుకుంది. బెంగళూరుకు చెందిన వడ్డె రవీంద్ర అనే యువకుడు తన పదో తరగతి స్నేహితుడి ద్వారా బాలుడి పరిస్థితి తెలుసుకుని హృదయపూర్వకంగా స్పందించి రూ.40,000 ఆర్థిక సాయం అందించాడు. కష్టకాలంలో చేసిన ఈ సహాయం కుటుంబానికి కొంత ధైర్యం నింపింది. బాలుడి ఆరోగ్యం రోజురోజుకు క్షీణించే ప్రమాదం ఉన్నందున వెంటనే చికిత్స ప్రారంభించాల్సిన అవసరం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సమయానికి చికిత్స అందకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన ఈ బాలుడి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, సేవా సంస్థలు, దాతలు ముందుకు రావాలని స్థానికులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తేనే ఈ చిన్నారి ప్రాణాలను కాపాడగలమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటన ఒకవైపు మానవత్వాన్ని గుర్తు చేస్తూనే, మరోవైపు ఆర్థిక అసమానతలు ఆరోగ్య రంగంలో ఎంతటి సవాళ్లను సృష్టిస్తున్నాయో స్పష్టంగా చూపిస్తోంది. ప్రాణాల విలువను అర్థం చేసుకుని సమాజం మొత్తం స్పందించినప్పుడే ఇలాంటి ప్రాణాలను కాపాడటం సాధ్యమవుతుంది.

PhonePe
ACCEPTED HERE
Scan & Pay Using PhonePe App
SHANKARAMMA HARIJANA

## పేదలకు వరంగా సీఎం సహాయ నిధి...

# ఆలూరులో చెక్కుల పంపిణీ





- 27 మందికి రూ. 8.60 లక్షల ఆర్థిక సాయం
- అనారోగ్య బాధితులకు ఊరట
- సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు

**ఆలూరు/హోళగుంద, మే 04 (స్ఫూర్తి పత్రిక):** నిరుపేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు. సోమవారం ఆలూరులోని పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 27 మంది లబ్ధిదారులకు రూ. 8,60,184 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక పెద్ద ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాధితుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, వారికి నేరుగా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కష్టకాలంలో సహాయం అందించినందుకు వైకుంఠం జ్యోతి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త తరానికి కొత్త నాయకత్వం...

# విజయ్ ముందడుగు



- టీవీకే అధినేత విజయ్‌కు శుభాకాంక్షలు
- స్వతంత్రంగా రాజకీయ ప్రయాణం ప్రారంభం
- యువతలో ఆసక్తి పెంచిన కొత్త శైలి

**దేవనకొండ, మే 04 (స్ఫూర్తి పత్రిక):** తమిళనాడు రాజకీయాల్లో కొత్త మార్గాన్ని అవలంబిస్తూ ముందుకు సాగుతున్న తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత, సినీ నటుడు విజయ్‌కు రాష్ట్ర వైసిపి వాలంటీర్స్ విభాగం సంయుక్త కార్యదర్శి కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా స్వతంత్ర దృక్పథంతో రాజకీయాల్లో అడుగుపెట్టిన విజయ్ యువతలో ఆసక్తిని రేకెత్తించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో కొత్త ఆలోచనలు, కొత్త శైలి అవసరమని ప్రజలు భావిస్తున్న సమయంలో ఇలాంటి నాయకత్వం వెలుగులోకి రావడం గమనించదగ్గ అంశమని అన్నారు. ప్రజల విశ్వాసం పొందేందుకు పారదర్శకత, నిబద్ధత, సేవాభావం కీలకమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగితే రాజకీయాల్లో స్థిరమైన స్థానం సంపాదించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను చూపగల నాయకత్వమే కాలానుగుణంగా అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యువత రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్న తరుణంలో, కొత్త తరానికి ప్రేరణగా నిలిచే విధంగా ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందించు కోవాలని విజయ్‌కు సూచించారు. ప్రజాసేవే రాజకీయాల అసలు లక్ష్యమని, ఆ దిశగా కట్టుబడి పనిచేస్తే ప్రజల మద్దతు మరింత పెరుగుతుందని తెలిపారు.

## బీజేపీ విజయోత్సవాలు ఘనంగా... పత్తికొండలో బైక్ ర్యాలీ





**పత్తికొండ, మే 04 (స్ఫూర్తి పత్రిక):** భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా సాధించిన విజయాల నేపథ్యంలో పత్తికొండలో పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం బైక్ ర్యాలీతో ప్రారంభమైంది. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ఉత్సాహం వ్యక్తం చేశారు. అనంతరం భానుసంచా పేల్చి, ప్రజలకు మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సహ కన్వీనర్ గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ, దేశ ప్రజలు అభివృద్ధి, సుస్థిర పరిపాలనకు మద్దతుగా భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరింత బలోపేతానికి దోహదపడతాయని, పత్తికొండలో కూడా పార్టీని మరింత బలపరచి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామాంజనేయులు, దండి మల్లికార్జున, పూనా మల్లికార్జున, రాంపల్లి రంగయ్య, లక్ష్మణరావు, నాగేష్, రంగన్న, నరసింహులు, మాలేకర్ వీరేష్, సురేష్ నాయక్, భగవాన్ రావు, రవీంద్ర, రామ్ నాయుడు, తిమ్మరాజు, రామ్ చరణ్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులు గుర్తింపు కార్డులతో సాగు ప్రయోజనాలు పొందాలి





**హోళగుంద, మే 04 (స్ఫూర్తి పత్రిక):** కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాగు ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ సూచించారు. సోమవారం హోళగుంద--4 రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కౌలు రైతులకు అందుబాటులో ఉన్న రాయితీలు, పథకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయబోయే రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు కలిగిన రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు, పంట భీమా, పంట నష్టపరిహారం, గిట్టుబాటు ధర వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతులు ఈ కార్డుల ద్వారా 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాల ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ప్రకృతి వైపరీత్యాలు లేదా అకాల వర్షాల వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారం నేరుగా సాగు చేసిన కౌలు రైతులకు అందేలా ఈ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్డుల గడువు 11 నెలలు మాత్రమే ఉండేందున గడువు ముగిసిన తర్వాత పునరుద్ధరించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్డు కోసం భూ యజమాని ఒప్పంద పత్రం, సర్వే నంబర్, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబర్‌తో రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విరూపాక్షి, రైతు సేవా కేంద్రం సిబ్బంది శివకృష్ణ, రాజు నాయక్, రమేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తమిళనాడు రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించిన విజయ్

టీవీకే అధినేత విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి



**హోళగుంద, మే 04 స్ఫూర్తి పత్రిక –** తమిళనాడు రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించిన తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత, సినీ నటుడు విజయ్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. గిరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తమిళనాడు చరిత్రలో తొలిసారి ఒక రాజకీయ పార్టీని స్థాపించి, ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసి విజయ్ అద్భుతమైన చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగనన్న మాదిరిగానే, విజయ్ కూడా ధైర్యంగా ఒంటరిగా బరిలోకి దిగి ప్రజల మనసు గెలుచుకున్నారు. అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి సరికొత్త రికార్డు సృష్టించబో తున్నారన్నారు. తమను నమ్మి ఓట్లు వేసిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, తమిళనాడును ప్రగతి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## విలేఖరిని అవమానించిన ఘటనపై ఆగ్రహం...

# కఠిన చర్యలు తీసుకోవాలి.



**హెళగుంద, మే 04 (స్ఫూర్తి పత్రిక):** అనంతపురం జిల్లాలో విలేఖరిని అవమానించేలా జరిగిన ఘటనపై సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెళగుందలో జరిగిన కార్యక్రమంలో వారు ఈ విషయంపై స్పందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 'మనం' పత్రిక విలేఖరి లక్ష్మీనారాయణపై గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషా నాయర్ అనుచరులతో కలిసి అనుచితంగా వ్యవహరించి, అతన్ని అవమానించేలా ప్రవర్తించిన ఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఒక విలేఖరిని ఇంటికి వెళ్లి బెదిరించి అవమానించడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. వాస్తవాలను వెలికితీసే విలేఖరులపై ఇలాంటి చర్యలు పెరగడం సరైన పరిణామం కాదని, ఇది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరింత తీవ్రతను సంతరించుకుందని పేర్కొన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరు శివారులో గుర్తుతెలియని శవం... కలకలం





**ఆలూరు, మే 04 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు జిల్లా ఆలూరు పట్టణ శివారులోని కొండ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి శవం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. ఉదయం ప్రాంతీయులు గమనించిన ఈ శవం గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందు కున్న ఆలూరు ఎస్ఐ మన్మథ విజయ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. శవాన్ని స్వాధీనం చేసుకుని ప్రాథమిక విచారణ ప్రారంభించారు. సంఘటనా స్థలంలో లభ్యమైన ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు .పోలీసుల ప్రాథమిక అంచనాల ప్రకారం, మృతదేహం నుండి దుర్వాసన వస్తుండటంతో మృతి జరిగి మూడు నుంచి నాలుగు రోజులు అయ్యి ఉండొచ్చని భావిస్తున్నారు. తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి మృతి చెందిన అవకాశం ఉన్నప్పటికీ, ఇతర కోణాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఘటనపై సీఐ రవిశంకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, పూర్తి వివరాలు సేకరించి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. శవ పంచనామా పూర్తి చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. శవం తీవ్రంగా కుళ్లిపోవడంతో గుర్తించడం కష్టంగా మారింది. మృతుడు ధరించిన బట్టలు, లభ్యమైన వస్తువుల ఆధారంగా గుర్తింపు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు పత్రికలు, ఇతర మార్గాల ద్వారా సమాచారం ప్రచారం చేస్తున్నారు. సంబంధిత బంధువులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మెగా యూత్ కన్వీనర్ ఏడిద బాబీని కలిసిన ఆలూరు మెగా అభిమానులు



**ఆలూరు, మే 04 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలోని మెగా సిరి ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత చిరంజీవి యువత ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ ఏడిద బాబీని ఆలూరు మెగా అభిమానుల సంఘం అధ్యక్షుడు ఛత్రపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెగా అభిమానులు సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. సినిమా విడుదలలు, జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలను పండుగలా నిర్వహించడం మెగా అభిమానుల ప్రత్యేకతగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పేదలకు సీఎం నిధి చెక్కులు...


# వైకుంఠం జ్యోతి ముందడుగు





- కూటమి ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనం
- వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ
- 27 మందికి రూ. 8.60 లక్షల ఆర్థిక సాయం

**ఆలూరు, మే 04 (స్ఫూర్తి పత్రిక):** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆధారంగా నిలుస్తోందని ఆలూరులో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం స్పష్టంచేసింది. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మరొకసారి వెల్లడైంది. సోమవారం ఆలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 8,60,184 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో సీఎం సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు నేరుగా ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి కష్టాలను కొంతవరకు తగ్గించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కష్టకాలంలో అండగా నిలిచిన ప్రభుత్వానికి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష కోట్ల అవినీతి అన్న రేవంత్ రెడ్డి...

## అతనిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

మేఘా కృష్ణారెడ్డి ఇప్పుడు రేవంత్ రెడ్డికి బెస్ట్ ఫ్రెండ్ అయ్యాడని విమర్శ దమ్ముంటే కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని సవాల్అదానీ, అంబానీలను బిలియనీర్లుగా చేసింది కాంగ్రెస్సే అన్న పాల్కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, సీబీఐ విచారణ జరిపించాలని గతంలో డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి... ముఖ్యమంత్రి అయ్యాక మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రశ్నించారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అయిందని... కానీ మేఘా కృష్ణారెడ్డి ఇప్పుడు సీఎంకు బెస్ట్ ఫ్రెండ్ అయ్యాడని ఆరోపించారు. కాంగ్రెస్ ఎప్పుడూ ద్వంద్వ విధానాలను పాటిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై కాగ్ నివేదిక తేటతెల్లం చేసిందని, ఈ ప్రభుత్వానికి దమ్ముంటే కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని సవాల్ చేశారు. ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటేనే సత్వర న్యాయం జరుగుతుందని, కోర్టు విచారణలతో ఏళ్లు పడుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను తాను కోర్టు ద్వారా నిలువరించానన్నారు. అవినీతి, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తాను న్యాయ పోరాటం చేస్తున్నానన్నారు. ప్రజలు తన పోరాటానికి మద్దతు పలకాలన్నారు.

**అదానీ, అంబానీలను బిలియనీర్లుగా చేసింది కాంగ్రెస్సే**

అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ, రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీలను బిలియనీర్లుగా చేసిందే కాంగ్రెస్ పార్టీ అని కేఏ పాల్ విమర్శించారు. ఇప్పుడు అదే అదానీని అరెస్ట్ చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనమన్నారు.

## నోటిఫికేషన్ ఇవ్వకుండానే

## ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం

నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గోబెల్స్ ప్రచారం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు తొమ్మిది నెలలు శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరబోతున్న 8,047 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా తన ఖాతాలో వేసుకుంటాడేమోనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన పోలీసు పరీక్షల్లో ఎంపికై, ఉద్యోగాలు పొంది తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని, 8,047 మంది పోలీస్ కానిస్టేబుళ్లు విధుల్లో చేరబోతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఆ కానిస్టేబుళ్లకు హరీశ్ రావు శుభాకాంక్షలు చెప్పారు. నీతి, నిజాయతీలతో వ్యవహరిస్తూ, శాంతిభద్రతలు కాపాడడంలో నిమగ్నం కావాలని, ఉద్యోగ నిర్వహణలో రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

## హైకోర్టులో బీఆర్ఎస్‌కు భారీ ఊరట...

## పాలమూరు ధర్నాకు అనుమతి

ఈ నెల 25న తలపెట్టిన మహా ధర్నాకు హైకోర్టు అనుమతివెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతించిన హైకోర్టు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన, రైతు ధర్నా చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయంతెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్‌కు భారీ ఊరట లభించింది. మహబూబాబాద్‌లో ఈ నెల 25న ఉదయం పది గంటలకు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నా నిర్వహించేందుకు బీఆర్ఎస్‌కు కోర్టు అనుమతించింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన, రైతు ధర్నాను ఈరోజు (నేడు) చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో ఈ నెల 25న చేపట్టాలని నిర్ణయించింది. ఈ గిరిజన, రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో ప్రతిపక్షానికి అనుకూలంగా తీర్పు వచ్చింది.

# వర్మపై మరో కేసు నమోదు

చంద్రబాబు, పవన్, లోకేశ్ ల మార్ఫింగ్ ఫొటోల కేసుకేసు నమోదు చేసిన రావికమతం పోలీసులు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులుసినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ఇబ్బందులు పెరుగుతున్నాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ల మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, వారిని కించపరిచేలా కామెంట్లు చేసిన అంశంలో ఇప్పటికే ఆయనపై ప్రకాశం జిల్లాలో కేసు నమోదయింది. నవంబర్ 20న ఒంగోలు రూరల్ పీఎస్ లో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. అయితే, షూటింగ్ లో బిజీగా ఉన్నానని, విచారణకు హాజరు కావడానికి తనకు కొంత సమయం కావాలని వర్మ కోరారు. దీంతో నవంబర్ 25న విచారణకు హాజరు కావాలని నిన్న మరోసారి నోటీసులు ఇచ్చారు. మరోవైపు, ఆయనపై మరో కేసు కూడా నమోదయింది. అనకాపల్లి జిల్లా రావికమతం పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ లపై మార్ఫింగ్ ఫొటోలకు సంబంధించే ఈ కేసు కూడా నమోదయింది. ఈరోజు (21న) విచారణకు హాజరు కావాలంటూ రావికమతం పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే విచారణకు హాజరయ్యేందుకు వర్మ మరో వారం రోజులు సమయం కోరినట్టు తెలుస్తోంది.

## ప్రాణంపోతోంది రక్షించండని వేడుకున్నా.. కనికరించని జనం



హైదరాబాద్, నవంబర్ 21: "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అంటూ ఓ రచయిత రాసిన ఈ పాట అక్షరాలా నిజమయ్యేలా కొన్ని సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధితులకు అండగా ఉండాల్సింది పోయి కొందరు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంతో నిండు ప్రాణాలు బలైపోతున్నాయి. వారి ప్రాణాలు రక్షించడంలో సహాయం చేయకపోగా ఫొటోలు, వీడియోల పిచ్చితో మానవత్వం మంటగలిసేలా ప్రవర్తిస్తున్నారు కొందరు .ప్రాణంపోతోంది కాపాడండి మహాప్రభో అన్నా కూడా జనం చూస్తూ ఉన్నారే ఎవ్వరూ ముందుకు రాని పరిస్థితి. తాజాగా కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగి ఓ విషాద ఘటన అందరినీ కలిచివేసింది. తన ప్రాణాలు రక్షించాలని కోరుకున్నా.. చుట్టూ ఉన్న జనం చూస్తూ ఉన్నారే తప్ప ముందుకు రాలేదు. పైగా తామేదో మంచి పనిచేస్తున్నట్లు బాధతో విలవిలలాడుతున్న బాధితుడి ఫొటోలు, వీడియోలు తీయడంలో బీజీ అయ్యారు. దీంతో చూస్తూ ఉండగానే అతడి ప్రాణం గాల్లో కలిసిపోయింది.

**అసలేం జరిగిందంటే...**

కీసర ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో రాంపల్లి చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్‌కు చెందిన ఎలందర్ అనే వ్యక్తి స్కూటీపై వెళ్తుండగా రివర్స్‌లో వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో స్కూటీపై నుంచి ఎలందర్ కింద పడటంతో అతడి రెండు కాళ్లపై నుంచి లారీ వెళ్లింది. ప్రమాదంలో ఎలందర్ రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. రక్తపు మడుగులో ఎలందర్ నొప్పితో విలవిలలాడి పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి చుట్టుపక్కల జనం ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే నొప్పితో బాధపడుతున్న వ్యక్తిని ఏమాత్రం పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుంటూ పోయారు. ప్రాణంపోతోంది రక్షించండి అని వేడుకున్నా కూడా వీడియో, ఫొటోలు తీసుకుంటూ జనం.. అతడికి సహాయం చేయలేదు. దీంతో జనాల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైంది .నొప్పితో అల్లాడుతూ తనను కాపాడమని బాధితుడు వేడుకున్నాడు. అయినప్పటికీ జనం కనికరించకుండా ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ ఉండిపోయారు. 108 వెహికల్ వచ్చే వరకు కూడా జనం ఫొటోలు, వీడియోలతో కాలక్షేపం చేశారు. అంబులెన్స్ వచ్చి

# నేను కూడా రాజీనామా చేసి వెళ్ళాలనుకున్నా

హైదరాబాద్, నవంబర్ 21: తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ (%జూ జు౦ ూాఋఅ౦%) తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు."1992లో నేను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం" అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.

పోలీసులకు ముఖ్య సూచన...

అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. "నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి" అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు.





తెలంగాణలో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ 9 నెలల శిక్షణ పూర్తి..

కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## కొండ సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున కుటుంబం క్షోభించింది

హైదరాబాద్: అక్కినేని నాగచైతన్య , సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి దుమారాన్ని రేపాయో అందరికీ తెలిసిందే. మంత్రి వ్యాఖ్యలను అక్కినేని నాగార్జున తీవ్రంగా ఖండించారు. సినీ ఇండస్ట్రీ మొత్తం మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. చివరకు కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టును ఆశ్రయించారు నాగార్జున. క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజు (గురువారం) నాంపల్లి కోర్టులో పిటిషన్ విచారణ జరిగింది. ప్రొసిజర్ ప్రకారం పిటిషనర్ వాంగ్మూలాన్ని న్యాయస్థానం రికార్డు చేసింది. నాగార్జున స్టేట్‌మెంట్ తర్వాత సాక్షుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేసింది. అయితే.. మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్ట దావా వేశారు. పరువు నష్ట దావాలో ఇప్పటికే మంత్రి కొండా సురేఖ కౌంటర్ దాఖలు చేశారు. నాంపల్లి స్పెషల్ కోర్టులో న్యాయవాది గురుమిత్ సింగ్ కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌పై కొండా సురేఖ తరుపు న్యాయవాది ఈరోజు వాదనలు వినిపించారు.

**నాగార్జున కుటుంబం కుంగిపోయింది..**

"కొండ సురేఖ నాగార్జునపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసింది. ఆ తర్వాత ట్విట్టర్‌లో క్షమాపణ కోరుతూ పోస్ట్ చేసింది. ట్విట్టర్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్ట్‌ను కోర్ట్ ముందు నాగార్జున తరుపు న్యాయవాది అశోక్ రెడ్డి చదివి వినిపించారు. నా వ్యాఖ్యల పట్ల మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే బేషరతుగా నా వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నాను, అన్యధ భావించవద్దని కొండా సురేఖ ట్విట్ చేసింది. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి కామెంట్స్ చేయడం సరైంది కాదు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు. ఈ కామెంట్స్‌తో నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయారు" అని నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు.

**నాగార్జున ఏమన్నారంటే..**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావించి మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. "రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను" అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి.. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధారమైన, అవాస్తవ వ్యాఖ్యలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సేరేఖ**

మరోవైపు.. తన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగిన నేపథ్యంలో.. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు మంత్రి కొండా సురేఖ ప్రకటించిన విషయం తెలిసిందే. "అనుకోని సందర్భంలో.. అనుకోకుండా ఓ కుటుంబంపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. కేటీఆర్ నన్ను కించపరిచే విధంగా మాట్లాడారు. ఆ మాటలతో వేదనకు గురై ఆయన గురించి వాఖ్యలు చేసే క్రమంలో అనుకోకుండా నాగార్జున కుటుంబం గురించి మాట్లాడా. ఆ వాఖ్యలను నేను వెనక్కి తీసుకుంటున్నా. కానీ కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యల విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదు" అని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాను వ్యాఖ్యలు చేసిన తర్వాత ఎక్స్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ఆ కుటుంబం ఆవేదనతో చేసిన పోస్టులు చూసి తనకు బాధ అనిపించిందని, ఆ కుటుంబాన్ని తన వాఖ్యలు నొప్పించాయని తెలిసి బాధ పడ్డానని పేర్కొన్నారు. తాను పడిన బాధ వాళ్లు పడకూడదనే ఉద్దేశంతో.. తన వాఖ్యలను వెనక్కి తీసుకుంటూ తాను కూడా ఎక్స్‌లో పోస్టు చేశానని తెలిపారు. కేటీఆర్ తనను మరింత రెచ్చగొడుతున్నారని ఆమె మండిపడ్డారు.







SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com